చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 247/R & T/Rect.2/2016 తేదీ : 31.05.2016

## పత్రికా ప్రకటన

పోలీసు ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) 25 పోస్టులకు, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్) 134 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం పురుష అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ Rc. No. 247/R & T/Rect.2/ 2016 తేదీ 13.09.2016న జారీ చేయడం జరిగింది.

2. యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్) పోస్టులఫైనల్ రాతపరీక్షలకు 6176 హాల్ టిక్కెట్లు జారీ చేయడం జరిగింది. ఫైనల్ రాతపరీక్షలకు 5876 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 300 మంది అభ్యర్థులు గైరు హాజరయ్యారు.

3. యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) పోస్టులఫైనల్ రాతపరీక్షలకు 1096 హాల్ టిక్కెట్లు జారీ చేయడం జరిగింది. ఫైనల్ రాతపరీక్షలకు 1008 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 88 మంది అభ్యర్థులు గైరు హాజరయ్యారు.

4. యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్), యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) పోస్టులు రెండింటికీ ఫైనల్ రాత పరీక్ష 19.02.2017వ తేదీన జరిగింది. పొద్దుటి సెషన్ లో డ్రయివర్ పోస్టులకు, మధ్యాహ్నం సెషనులో మెకానిక్ పోస్టులకు రాతపరీక్ష నిర్వహించారు.

5. మొత్తం 5876 మంది అభ్యర్థులలో 5472 మంది యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్)గా క్వాలిఫై అయ్యారు. మిగిలిన వారు క్వాలిఫై కాలేదు.

6. మొత్తం 1008 మంది అభ్యర్థులలో 842 మంది యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్)గా క్వాలిఫై అయ్యారు. మిగిలిన వారు క్వాలిఫై కాలేదు.

7.మెరిట్ లిస్టును రెండు భాగాలుగా చేయడం జరిగింది. ఒకటి యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (డ్రయివర్స్). రెండవది, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (మెకానిక్స్) లిస్టు. మెరిట్ లిస్టుల్లో రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టిన తేదీ, జెండరు, కులం, నాన్ క్రీమీలేయరు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ, సిపీపీ, ఎమ్‌యస్‌పీ, హోంగార్డు, సిడీఐ, స్థానికులు, పోస్టు ప్రాధాన్యత, యూనిట్ ప్రాధాన్యత, ఫైనల్ రాతపరీక్ష మార్కుల వివరాలను వెబ్ సైటులో ఉంచడం జరిగింది.

8. మెరిట్ లిస్టులో ఈ సమాచారం అభ్యర్థులు పిఎంటి, పియిటి టెస్టుల సందర్భంగా ఇచ్చిన వివరాల ఆధారంగా నమోదు చేయడం జరిగింది.

9. మెరిట్ లిస్టులో యస్‌సిటీ యస్.ఐ. (సివిల్) (స్త్రీపురుషులు), యస్‌సిటీ ఆర్.యస్.ఐ.(ఏ.ఆర్) (స్త్రీపురుషులు), యస్‌సిటి ఆర్ యస్ఐ (యస్ఏఆర్ సిపిఎల్ & ఏపియస్‌పి) (పురుషులు), యస్‌సిటి పీసి (సివిల్, ఏ.ఆర్.) (స్త్రీపురుషులు), వార్డర్ (స్త్రీపురుషులు) పోస్టులకు ప్రొవిజినల్ సెలెక్షన్ అయిన 59 మంది అభ్యర్థుల పేర్లను వారి సమ్మతి తీసుకుని తొలగించడం జరిగింది.

10. నోటిఫై చేసిన వేకెన్సీలు, రిజర్వేషన్లకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారం 2 పోస్టులకు సెలెక్షన్ లిస్టును రూపొందించడం జరిగింది.

11. నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు ఎన్‌సీసీలో ప్రయోజనాలు కోరే అభ్యర్థుల విషయంలో ఎన్‌సీసీ-సి సర్టిఫికేటు ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వబడింది. అలాంటి వారు లేని పక్షంలోనే ఎన్‌సీసీ-బి సర్టిఫికేటు పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఎన్‌సీసీ- ఏ సర్టిఫికేటు గలవారికి తృతీయ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. మెరిట్ లిస్టులో వారి ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఎన్‌సీసీ అభ్యర్థులకు ఈ ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్ అనుసరించడం జరిగింది. అంటే ఎన్‌సీసీ-సి సర్టిఫికేటు అభ్యర్థి తక్కువ మార్కులు వచ్చినా తన కన్నా ఎక్కువ మార్కులు పొందిన ఎన్‌సీసీ -బి, ఎన్‌సీసీ-ఏ సర్టిఫికేట్ల అభ్యర్థుల కన్నా ఎక్కువ ప్రాధాన్యం పొందుతాడు.

12. పి.సి.డ్రయివర్ పోస్టులో 134 ఖాళీల బ్రేక్ అప్ వివరాలు

| Sl.No | Category | | General | CPP (3%) | Home Guard (2%) | NCC (1%) | Total |
|---|---|---|---|---|---|---|---|
| 1 | OC | 64 | 60 | 2 | 1 | 1 | 64 |
| 2 | Ex-Servicemen | 3 | 0 | 0 | 0 | 0 | 03 |
| 3 | BC-A | 8 | 8 | 0 | 0 | 0 | 8 |
| 4 | BC-B | 14 | 14 | 0 | 0 | 0 | 14 |
| 5 | BC-C | 2 | 2 | 0 | 0 | 0 | 2 |
| 6 | BC-D | 10 | 10 | 0 | 0 | 0 | 10 |
| 7 | BC-E | 5 | 5 | 0 | 0 | 0 | 5 |
| 8 | SC | 21 | 20 | 1 | 0 | 0 | 21 |
| 9 | ST | 7 | 7 | 0 | 0 | 0 | 7 |
| | **TOTAL** | **134** | **126** | **3** | **1** | **1** | **134** |

13. పి.సి.డ్రయివర్ పోస్టు నోటిఫై చేసిన 134 వేకెన్సీలన్నింటినీ భర్తీ చేయడం జరిగింది.

14.పి.సి.మెకానిక్ పోస్టులో 25 ఖాళీల బ్రేక్ అప్ వివరాలు

| Sl.No | Category | | General | CPP (3%) | Home Guard (2%) | NCC (1%) | Ex-Ser | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | OC | 11 | 11 | 0 | 0 | 0 | 0 | 11 |
| 2 | BC-A | 1 | 1 | 0 | 0 | 0 | --- | 1 |
| 3 | BC-B | 4 | 4 | 0 | 0 | 0 | --- | 4 |
| 4 | BC-C | 0 | 0 | 0 | 0 | 0 | --- | 0 |
| 5 | BC-D | 2 | 2 | 0 | 0 | 0 | --- | 2 |
| 6 | BC-E | 1 | 1 | 0 | 0 | 0 | --- | 1 |
| 7 | SC | 4 | 4 | 0 | 0 | 0 | --- | 4 |
| 8 | ST | 2 | 2 | 0 | 0 | 0 | --- | 2 |
| | **TOTAL** | **25** | **25** | **0** | **0** | **0** | **0** | **25** |

15. పి.సి.మెకానిక్ పోస్టు నోటిఫై చేసిన 25 వేకెన్సీలన్నింటినీ భర్తీ చేయడం జరిగింది.

16. పైన పేర్కొన్న 2 కేటగిరీ పోస్టులకు సంబంధించిన ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టు వెబ్ సైటు recruitment.appolice.gov.in లో అప్‌లోడ్ చేయడం జరిగింది. వివిధ కేటగిరీలలో పై పోస్టులకు సంబంధించి కటాఫ్ మార్కులను కూడా అభ్యర్థుల కోసం సైటులో ఉంచడం జరిగింది.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్